# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1                                        తేదిః 18.9.2014.

పులిచింతల ముంపు గ్రామాలకు నష్ట పరిహారం అందించడానికి తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించింది. తక్షణ ముంపు ప్రమాదం కూడా తప్పింది. పులిచింతల ప్రాజెక్టులో నీటి నిల్వ దాదాపు 11 టిఎంసి లకు చేరుకోవడంతో నల్గొండ జిల్లాలోని నాలుగు గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, నీటి పారుదల శాఖ కార్యదర్శి జోషిలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, నీటి పారదుల శాఖ కార్యదర్శి ఆదిత్యనాథ్‌లతో గురువారం సచివాలయంలో సమావేశమై చర్చించారు.  పులిచింతల నీటి నిల్వను 11 టిఎంసిల నుంచి 7.5 టిఎంసిలకు తగ్గించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. నల్గొండలోని నాలుగు గ్రామాలకు ఎలాంటి ఇబ్బంది కలగనీయ్యమని ఏపి హామినిచ్చింది.  ఈ నాలుగు గ్రామాల ప్రజల పునరావాసం కోసం ఇవ్వాల్సిన 20 కోట్ల రుపాయల బకాయిని కూడా చెల్లించడానికి ఏపి ప్రభుత్వం అంగీకరించింది. మొత్తం 30 కోట్లలో 10 కోట్లు మాత్రమే గతంలో ఇచ్చింది. మిగతా 20 కోట్లను నల్గొండ జిల్లా కలెక్టర్‌కు ఇచ్చి, బాధితులకు అందివ్వాలని ఏపి ప్రభుత్వం ఒప్పుకుంది.

నల్గొండ జిల్లాలోని నాలుగు గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం వుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం కూడా ఏపి ప్రభుత్వానికి లేఖ రాసింది. నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, ఏపి నీటి పారుదల శాఖ మంత్రితో కూడా మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే గురువారం సమావేశం జరిగింది.

---------------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం